RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

నిజామాబాద్ | సంపుటి : 20 | సంచిక : 270 | పబ్లిషర్ : కొక్కురవికుమార్ | శనివారం 15 - 8 - 2026 | పేజీలు : 4 | వెల : రూ. 1 - 00

### అసైన్డ్ భూముల కేసు.. సీఎం చంద్రబాబుకు సుప్రీంలో బిగ్ రిలీఫ్

ఢిల్లీ, ఆగస్టు 14: అసైన్డ్ భూముల కేసులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారాయణలకు సుప్రీంకోర్టులో బిగ్ రిలీఫ్ దక్కింది. వైసీపీ నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ కేసును పూర్తిగా కొట్టివేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. ఏపీ హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవడానికి ఎలాంటి తగిన కారణాలు లేవని ధర్మాసనం స్పష్టం చేసింది.రాజధాని ల్యాండ్ పూలింగ్, జీఓల జారీ పరిపాల నాపరమైన విధాన నిర్ణయాలని.. ఏ ఒక్క బాధితుడూ కోర్టుకు రానప్పు డు రాజకీయ ప్రత్యర్థులు వేసిన పిటిషన్లకు చట్టబద్ధత ఉండదనే హైకోర్టు అభిప్రాయంతో సుప్రీంకోర్టు ఏకీభవించింది.

### ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరిన కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా

**న్యూఢిల్లీ,ఆగస్టు 14:** కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖమంత్రి జేపీ నడ్డా ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రిలో చేరా రు.ఆయన అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు ఆయనను ఢిల్లీ ఎయిమ్స్‌లో చేర్చారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. జేపీ నడ్డా వయసు 65. ఈ నేపథ్యంలో ఆయనకు ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులు అనేక రకాల పరీక్షలు నిర్వహించారు.

వాటిలో కరోనరీ యాంజి యోగ్రఫీ పరీక్ష కూడా ఉంది. ప్రస్తుతం జేపీ నడ్డా ఆరోగ్యం నిలకడగా ఉందని, కార్డి యాలజీ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని ఆస్పత్రివర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. ఆయన ఆస్పత్రిలో చేరినట్లు వెల్లడించాయి.

## ఉత్తరాఖండ్ చమోలీలో ఘోర ప్రమాదం..
# టన్నెల్‌లో ఏడుగురి మృతి

ఉత్తరాఖండ్‌లోని చమోలి జిల్లాలో నిర్మాణంలో ఉన్న టన్నెల్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందగా.. 13 మందికి తీవ్ర గాయాలయ్యాయి. పిపల్‌కోటిలోని టెహ్రీ హైడ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రాజెక్టు వద్ద నిర్మాణంలో ఉన్న టన్నెల్‌లోకి సాయంత్రం 6.30 నుంచి 6.45 గంటల మధ్య భారీగా వరద నీరు ప్రవేశించింది. ఆ సమయంలో సిబ్బంది నిర్మాణ పనులు చేస్తున్నారు.రెస్క్యూ ఆపరేషన్‌లో ఇప్పటివరకు 20 మందిని బయటకు తీసుకొచ్చారు. వారిలో ఏడుగురు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మరో 13మంది చికిత్స పొందుతున్నారు. వారిలో ఒకరి పరిస్థితి కొంత విషమంగా ఉండటంతో శ్రీనగర్‌లోని బేస్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద తీవ్రత నేపథ్యంలో చీణ=ఖీ, భారత సైన్యం, బృందాలను కూడా రంగంలోకి దించారు.

టన్నెల్‌లో ఇంకా ఇద్దరు చిక్కుకుపోయినట్లు అధికారులు తెలిపారు. వారినిసురక్షితంగా బయటకు తీసేందుకు సహాయక చర్యలు కొనసాగు తున్నాయి. జిల్లా కలెక్టర్ గౌరవ్ కుమార్, అధికారి అమృత్ లాల్ మీనా సంఘటనా స్థలంలో ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.



టన్నెల్‌లో భారీగా నీరు చేరడంతో రెస్క్యూ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్‌ధామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టన్నెల్‌లో చిక్కుకున్న ప్రతి ఒక్కరినీ సురక్షితంగా బయటకు తీసుకురావడమే తమ అత్యున్నత ప్రాధాన్యత అని, అన్ని సంబంధిత సంస్థలు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.౦ నిర్వహణకు కేబినెట్ నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 14: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మంత్రి మండలి పలు నిర్ణయాలు తీసుకుంది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ సదస్సు నిర్వహించనుంది.

ఈ సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను కేబినెట్ ఏర్పాటు చేయనుంది. గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ'థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనుంది. ఫ్యూచర్ సిటీ ప్లాన్‌ను ప్రజలకు వివరించనుంది. తెలంగాణలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మాతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అ వకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా సదస్సు నిర్వహించనుంది. వివిధ రంగాల్లో తెలంగాణ స్టార్టప్, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణల ప్రదర్శన ఏర్పాటు చేయాలని మంత్రులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.



# దాడి తర్వాత అకాలీదళ్ చీఫ్ సుఖ్‌బీర్ సింగ్ రియాక్షన్

నాందేడ్: తానుభయపడే ప్రసక్తే లేదని అకాలీదళ్ చీఫ్, ?మాజీ డిప్యూటీ సీఎం సుఖ్‌బీర్ సింగ్ బాదల్ స్పష్టం చేశారు. తనపై జరిగిన దాడిని ఆయన కుట్రగా అభివర్ణించారు. పంజాబ్ శాంతిభద్రతలను అస్థిరపరిచే కుట్ర జరుగుతుందని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడేందుకు అకాలీదళ్ కట్టుబడి ఉందన్నారు.

మహారాష్ట్రలోని నాందేడ్‌లో తనపై జరిగిన దాడి ఘటనపై ఆయన (శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రం కోసం తమ పార్టీ ఎలాంటి బలి దానానికైనా సిద్ధంగా ఉందని.. అయితే పంజాబ్ శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమంటూ తేల్చి చెప్పారు. పంజాబ్ ప్రగతి, మతసామరస్యం, ఐక్యత తమ మొదటి ప్రాధాన్యతగా ఆయన పేర్కొన్నారు.

నాందేడ్‌లోని ఓ గురుద్వారాను తన కుటుంబంతో కలిసి దర్శించుకునేందుకు వెళ్లిన సమయంలో జస్పాల్ సింగ్ అనే వ్యక్తి చిన్నకత్తితో సుఖ్‌బీర్ సింగ్ బాదల్ దాడికి యత్నించాడు. అయితే ఆయనతో పాటు ఉన్న





సెక్యూరిటీ సిబ్బంది అలర్ట్ కావడంతో బాదల్ కుడి చేతికి గాయమైంది. దాడి చేసిన నిందితుడిని పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకోగా.. అతడు పుణేకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. గత రెండేళ్లుగా ఆ గురుద్వారాలో సేవకుడిగా పనిచేస్తున్నట్లు సమాచారం.

# అసైన్డ్ భూముల కేసు.. చంద్రబాబుకు సుప్రీంలో బిగ్ రిలీఫ్


ఢిల్లీ, ఆగస్టు 14: అసైన్డ్ భూముల కేసులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారాయణలకు సుప్రీంకోర్టులో బిగ్‌రిలీఫ్ దక్కింది.వైసీపీ నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ కేసునుపూర్తిగా కొట్టివేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నతన్యాయస్థానం సమర్థించింది. ఏపీ హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవడానికి ఎలాంటి తగిన కారణాలు లేవని ధర్మాసనంస్పష్టం చేసింది.

రాజకీయ కక్షసాధింపుతోనే ఈ కేసు నమోదు చేశారనే ఏపీ హైకోర్టు వ్యాఖ్యలను సుప్రీం ధర్మాసనం పునరు ద్ఘాటించింది. రాజధాని ల్యాండ్ పూలింగ్, జీఓల జారీ పరిపాలనాపరమైన విధాన నిర్ణయాలని.. ఏఒక్క బాధితుడూ కోర్టుకు రానప్పుడు రాజకీయ ప్రత్యర్థులు వేసిన పిటిషన్లకు చట్టబద్ధత ఉండదనే హైకోర్టు అభిప్రాయం తో సుప్రీంకోర్టు ఏకీభవించింది. న్యాయస్థానాలను రాజకీయ కక్షసాధిం పులకువేదికగా మార్చవద్దని



హితవు పలికింది.వైసీపీ హయాంలో సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల విచారణను సుప్రీంకోర్టు ముగించింది.

# ఢిల్లీ ఎయిర్‌పోర్ట్, హైకోర్ట్, ఎర్రకోట సహా కీలక ప్రదేశాలకు బాంబు బెదిరింపు.. హై అలర్ట్



**న్యూఢిల్లీ,ఆగస్టు 14:**దేశం ఒకపక్క స్వాతంత్ర్య దిన వేడుకలకు సిద్ధమవుతుంటే.. మరోపక్క దేశ రాజధానికి మాత్రం బాంబు బెదిరింపులు వచ్చాయి. ఢిల్లీలోని ఎయిర్‌పోర్టు, ఎర్రకోట,హైకోర్ట్ సహా కీలక ప్రదేశాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇందుకు సంబంధించి శుక్రవారం అధికారులకు ఒక ఈమెయిల్ వచ్చింది. దీనిలో ఢిల్లీలోని కోర్టులు, రైళ్లలో పేలుళ్లకు పాల్పడతామని హెచ్చరించారు. ఆగష్టు 15న ఈ పేలుళ్లు జరుపుతామని మెయిల్‌లో ఉంది. అందులోనూ ఢిల్లీ హైకోర్టును ఆగష్టు 15న మధ్యాహ్నం 2.11 గంటలకు పేల్చేస్తామని కూడా పేర్కొన్నారు. ఢిల్లీని ఖలిస్తాన్‌లో భాగంగా చేయాలనే లక్ష్యంతో ఈ పేలుళ్లు జరుపుతామని మెయిల్‌లో పేర్కొన్నారు.

సిక్కులకు న్యాయం చేయడంలో ఢిల్లీ హైకోర్టు విఫలమైనట్లు, అందులోనూ 1984లో జరిగిన సిక్కు అల్లర్ల కేసులో బాధిత సిక్కులకు కోర్టు న్యాయం చేయలేకపోయిందని, అందుకే ఢిల్లీ హైకోర్టును టార్గెట్ చేశామని మెయిల్‌లో వివరించారు. ఢిల్లీలో ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 3ని పేల్చేస్తామన్నారు.

జామ్‌నగర్ హౌజ్, ఝండేవాలన్ బిల్డింగ్ వంటివాటికి కూడా బాంబు ముప్పు ఉంది. ఈ బాంబు హెచ్చరికల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు, భద్రతా బలగాలు హై అలర్ట్ ప్రకటించారు. బాంబు బెదిరింపులు ఉన్న ప్రదేశాలలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. గట్టి నిఘా, బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎంట్రీ, ఎగ్జిట్ రూట్లలో తనిఖీలు చేపడుతున్నారు. ఇతర పబ్లిక్ ప్లేసులలో కూడా తనిఖీలు చేపట్టారు.

ఢిల్లీ హైకోర్టు, ఎయిర్‌పోర్టులలో భద్రతను మరింతకట్టుదిట్టం చేశారు. శనివారం, ఆగష్టు 15న ఢిల్లీలో స్వాతంత్ర్య దిన వేడుకలు జరగనున్న సంగతి తెలిసిందే. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో జరగనున్న ఈ వేడుకల కోసంఢిల్లీ నగరంలోని ఎర్రకోట ముస్తాబవుతోంది. ఈ నేపథ్యంలో భారీ భద్రత ఏర్పాటు చేశారు. వేడుకల కోసం మండి హౌజ్ మెట్రో స్టేషన్, ఐటీవో బిల్డింగులను అందంగా అలంకరించారు.

# పరువునష్టం కేసులో రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట..

## – సావర్కర్‌పై వ్యాఖ్యల కేసు కొట్టివేత

**న్యూఢిల్లీ,ఆగస్టు 14:**పరువునష్టం కేసులో లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. వినాయక్ దామోదర్ సావర్కర్‌పై గతంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి దాఖలైన క్రిమినల్ పరువునష్టం కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో అంతకుముందు లక్నో కోర్టుజారీ చేసిన సమన్లనుకూడా కోర్టు రద్దు చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షిల్ నాగుతో కూడిన ధర్మాసనం తాజా ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు విచారణకు అవసరమైన అనుమతిని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి పొందలేదని, అందువల్ల ఇది విచారణార్హం కాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దీంతో రాహుల్‌పై నమోదైన క్రిమినల్ పరువునష్టం కేసును కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై తమ అనుమతి తీసుకున్నట్లు ఎలాంటి ఆధారాలు తమ వద్ద లేదని చెబుతూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన వివరణను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలివి.

భారత్ జోడో యాత్ర సందర్భంగా 2022, నవంబర్ 17నమహారాష్ట్రలోని అకోలాలోపర్యటిస్తుండగా రాహుల్ గాంధీ.. సావర్కర్‌పై కొన్ని వ్యాఖ్యలు చేశారు. అయితే,రాహుల్ ఉద్దేశపూర్వకంగా సావర్కర్ గౌరవాన్ని తగ్గించే లక్ష్యంతో నే ఈ వ్యాఖ్యలు చేశారని, ఆయన పరువుకు భంగం కలిగించా



రని ఆరోపిస్తూ నృపేంద్రపాండే అనే లాయర్.. రాహుల్‌పై ఫిర్యాదు చేశాడు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన లక్నో కోర్టు దీనిపై విచారణ జరిపి, రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది. ఈనోటీ సులను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంలో తనపై నమోదైన కేసును కొట్టేయాలని కోరారు. స్పందించిన సుప్రీంకోర్టు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. దీనికి యూపీ ప్రభుత్వం బదులి స్తూ ఒక అఫిడవిట్ సమర్పించింది..

# నేను కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదు: కోమటిరెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 14:**రాజకీయ చర్చ నడుస్తున్న వేళ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. యాదాద్రి భువనగిరి జిల్లాచౌటుప్పల్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తాను ఎక్కడా కాంగ్రెస్ పార్టీ నాయకులను కానీ, పార్టీని కానీ విమర్శించలేదని... విమర్శించబోనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని... భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధి కూడా ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు.

రాహుల్ గాంధీ నాయకత్వంలోనే తాను కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతానని స్పష్టం చేశారు. పార్టీని నమ్ముకుని దశాబ్దాలుగా జెండా మోసిన అసలైన కాంగ్రెస్ నాయకులకు, తెలంగాణ ఉద్యమకారులకు ప్రజాపాలనలో తగిన గుర్తింపు లభించాలనే ఉద్దేశంతోనే తాను మాట్లాడానని ఆయన చెప్పారు. సీమాంధ్ర పాలకులు, కాంట్రాక్టర్ల చెప్పుచేతల్లో తెలంగాణ ప్రభుత్వం లేదా పార్టీ నడవకూడదని సూచించారు. ప్రజాపాలన అంటే కేవలం పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్ల కోసం కాదని... పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేయాలని స్పష్టం చేశారు.



# పార్టీ గీత దాటితే చర్యలు తప్పవు..
## రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ గరం

**హైదరాబాద్,ఆగస్టు 14:**

కాంగ్రెస్ పార్టీతో ఏమాత్రం సంబంధం లేని వారు, ఆంధ్ర నాయకుల మోచేతి నీళ్లు తాగే వారు ప్రభుత్వంలో కీలక పదవులు అనుభవిస్తుండటం సహించరాని విషయం అంటూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అధికారపార్టీలో నిప్పు రాజేశాయి. ఈ నేపథ్యంలోనే రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై తాజాగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వం, పార్టీ అధిష్టానంపై ఆయన పరోక్షంగా చేసిన వ్యాఖ్యలు తన దృష్టికి వచ్చాయని తెలిపారు. విషయాన్ని ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ దృష్టి తీసుకెళ్తామని అన్నారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటి నేతనైనా సహించేది లేదని వార్నింగ్ ఇచ్చారు. పార్టీగీత దాటితే ముఖ్యమంత్రితో సహా ఎవరైనా సరే అందరూ ఒకటేనని అన్నారు. క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడితే ఖచ్చితంగా చర్యలుంటాయని పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, తీసుకోవాల్సిన చర్యలపై కాంగ్రెస్ హైకమాండ్‌తో చర్చిస్తానని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో మునుగోడులో ప్రచారం సందర్భంగా రాజగోపాల్ రెడ్డికి పార్టీ అధిష్టానం కొన్ని హామీలు ఇచ్చి ఉండవచ్చని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



అన్నారు. అయిన ప్పటికీ, పార్టీకి వ్యతిరేకంగా బహిరంగంగా మాట్లాడటానికి ఎవరికీ హక్కు లేదని అన్నారు.పదవులు, మంత్రివర్గ విస్తరణపై పార్టీ హైకమాండ్‌దే తుది నిర్ణయమని.. ఒకేరోజు అందరి కోరికలు తీర్చడంఎంతటి వారికైనా సాధ్యం కాదని కుండబద్దలు కొట్టారు. అయితే, మంత్రివర్గంలో స్థానం లభించలేదన్న అసంతృప్తితో పాటు నియోజకవర్గానికి నిధుల కేటాయింపుపై రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకత్వం తీవ్రంగా పరిగణి స్తున్నట్లు తెలుస్తోంది.

## సంపాదకీయం

# పొంచి ఉన్న కరువు పరిస్థితులు..

గత ఏడాది రికార్డు స్థాయిలో వర్షాలు కురిసాయి. పంటలు సమృద్ధిగా పండాయి. కానీ ఈ ఏడాది అలా పరిస్థితి ఉండదని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ప్రధానంగా పసిఫిక్ మహాసముద్రంలో వేగంగా మారుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా.. 2026 లో అత్యంత బలమైన ఎల్ నినో పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని అంతర్జాతీయ వాతావరణ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఈ ఏడాది వర్షాలు కురిసే అవకాశం కనిపించడం లేదని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఈ వర్షాకాలం దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది రైతులకు అత్యంత కష్టతరంగా మారబోతోందన్న హెచ్చరికలు వస్తున్నాయి. అయితే ముందుగానే ఈ హెచ్చరికలు వచ్చాయి. కానీ ఎల్ నినో ప్రభావం ఈ స్థాయిలో ఉండబోతుంది అని తెలుస్తుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది.కొన్ని ప్రాథమిక విశ్లేషణల ప్రకారం ఈ ఏడాది ఇబ్బందికర పరిస్థితులు తప్పవని అర్థమవుతోంది. ఈ శతాబ్దంలోనే అత్యంత తీవ్రమైన ఉష్ణ మండల వాతావరణం నమోదయ్యే ప్రమాదం ఉంది. రుతుపవనాల గమనాన్ని అస్తవ్యస్తం చేసి.. వర్షాలు పడకుండా చేస్తోందని తెలుస్తోంది. వ్యవసాయ రంగం దారుణంగా దెబ్బతినే అవకాశం ఉంది. ఎల్ నినో ప్రభావం ఉన్న ప్రతిసారి మన దేశంలో వర్షపాతం గణనీయంగా తగ్గుముఖం పట్టింది. అటువంటిది ఈ ఏడాది సూపర్ ఎల్ నినో ఉంటుందని తెలియడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది. సుదీర్ఘమైన కరువు కాటకాలకు దారి తీయవచ్చు అని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా భారతదేశంలో రైతులకు ప్రయోజనం చేకూర్చే నైరుతి రుతుపవనాలను ఎల్ నినో నాశనం చేస్తుందని చెబుతున్నారు. వర్షాలు సరిగ్గా పడక తీవ్ర దుర్భిక్షం ఏర్పడుతుందని.. సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గి.. భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందని.. రైతాంగం తీవ్ర పెట్టుబడి నష్టాలను చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరికలు వస్తుండడం ఆందోళన కలిగిస్తోంది.మెరికా, ఇరాన్ దేశాల మధ్య నిన్నటిదాకా భీకరమైన యుద్ధం జరిగింది. కాల్పుల విరమణ ఒప్పందం ద్వారా ఆ యుద్ధం తాత్కాలికంగా వాయిదా పడింది. యుద్ధం వల్ల జరిగే దాడులు విపరీతమైన కాలుష్యానికి కారణమవుతుంటాయి. కాలుష్యం వల్ల వాతావరణంలో అనేక రకాలుగా మార్పులు చోటుచేసుకుంటాయి. వాటి వల్ల కరువు కాటకాలు ఏర్పడుతుంటాయి. రెండవ ప్రపంచ యుద్ధాన్ని తీసుకుంటే.. నాడు అమెరికా వేసిన న్యూక్లియర్ బాంబు వల్ల జపాన్ తీవ్రంగా నష్టపోయింది. ఆ బాంబు వేసిన ప్రాంతంలో ఇప్పటికీ పచ్చ గడ్డి కూడా మొలవడం లేదు. దీనిని బట్టి యుద్ధం లాంటి వైపరీత్యాలు చోటు చేసుకున్నప్పుడు ప్రకృతి ఎంత ప్రభావితమవుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇక యుద్ధం తాత్కాలికంగా ముగిసింది అనుకుంటే.. మరో ఉపద్రవం ప్రపంచాన్ని ఇబ్బంది పెడుతోంది. ఈసారి ప్రపంచాన్ని ఆ విధంగా కలవరపెడుతున్న అంశం యుద్ధం కాదు.. మరొకటి కాదు.. అది కరువు.ఈ కరువు ఏర్పడేందుకు ప్రధాన కారణం పసిఫిక్ మహాసముద్రం. కొంతకాలంగా పసిఫిక్ మహాసముద్రం వేడెక్కుతోంది. దీనివల్ల ఎల్ నినో ఏర్పడుతోంది. ఎల్ నినో అనేది పసిఫిక్ సముద్రంలో సాధారణంగా ఏర్పడేదే. అయితే ఈసారి ఏర్పడుతున్న ఎల్ నినో అత్యంత ప్రమాదకరమైనది. దీనివల్ల 2027 వరకు ప్రపంచ వ్యాప్తంగా ఎండలు మండిపోతాయట. చివరికి ధ్రువ ప్రాంతాలలో కూడా ఉష్ణోగ్రతలు పెరుగుతాయట. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశమైన భారత్ లో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు కురిసే అవకాశం లేదట. దీనివల్ల సాగురంగం పూర్తిగా దెబ్బతింటుందట. మనదేశంలో కరువు పరిస్థితి ఉంటే.. దక్షిణ అమెరికాలో భారీగా వరదలు వస్తాయట. విస్తారమైన వర్షాలు కురిసి ప్రాంతాలకు ప్రాంతాలు మీట మునిగిపోతాయట. సముద్ర తీర ప్రాంతం మరింత ముందుకు దూసుకు వస్తుందట.. తీర ప్రాంతాలు కోతకు గురి అవుతాయట.మనదేశంలో కరువు అనుకుంటే.. ఆసియా మొత్తం కూడా కరువు వచ్చే అవకాశం ఉంటుందట. వాతావరణ మొత్తం అల్లకల్లోలంగా ఉంటుందట. అందువల్లే ఇప్పటినుంచే ఆయా ప్రభుత్వాలు సిద్ధంగా ఉండాలని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే కరువు వల్ల చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఆహార ధాన్యాలకు.. ఇతర తిండి గింజలకు తీవ్రమైన కొరత ఏర్పడుతుంది. ఆ సమయంలో మరణాలు కూడా చోటుచేసుకుంటాయి. ఇవన్నీ జరగకూడదు అనుకుంటే ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఎల్ నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలో సర్వసాధారణంగా ఏర్పడేదే. అయితే ఈసారి అత్యంత తీవ్రమైన ఎల్ నినో ఏర్పడడం వల్ల కరువు కాటకాలు అధికంగా వస్తాయట.ఒక్క వర్షాభావ పరిస్థితులే కాదు.. దేశవ్యాప్తంగా భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని కూడా హెచ్చరికలు వస్తున్నాయి. అసాధారణ రీతిలో పెరుగుతా యని సంకేతాలు వస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతింటే ఆ ప్రభావం దేశం పై పడుతుంది. అందుకే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.ఒకసారి మన దేశ చరిత్రను గమనిస్తే.. ఎక్కువ శాతం కరువులు ఎల్ నినో సమయంలో సంభవించినవే. 2009లో అత్యంత తీవ్రమైన ఎల్ నినో కారణంగా దేశంలో అంతకుముందు 30 ఏళ్లలో లేనంతగా.. 22 శాతం వర్షపాతం తగ్గింది. దీనికి కారణంగాదేశవ్యాప్త కరువుకు దారితీసింది. 2014 నుంచి 2016 మధ్య ఎల్ నినో ప్రభావంతో వరుసగా రెండు సంవత్సరాలు వర్షాలు తగ్గి వ్యవసాయరంగం తీవ్రంగా నష్టపోయింది. 2023 లో కూడా ఎల్ నినో ప్రభావంతో ఆగస్టు నెలలో వందేళ్లలో ఎన్నడూ లేనంత తక్కువ వర్షపాతం నమోదయింది.. అయితే ఈ ఏడాది సూపర్ ఎల్ నినో ఉంటుందని తెలియడంతో తీవ్ర దుర్భిక్షం తప్పదన్న హెచ్చరికలు వస్తున్నాయి. చూడాలి మరి ఏం

పబ్లిషర్ : కొక్కు రవికుమార్

# భూమా మౌనికకు దారేది?



కర్నూలు, : భూమా మౌనిక రెడ్డి రాజకీయ అరంగేట్రం ఖాయం అని తేలిపోయింది. ఈ విషయాన్ని స్వయంగా సినీ నటుడు ఆమె భర్త మంచు మనోజ్ వెల్లడించారు. భూమా మౌనికా రెడ్డికి రాజకీయాలు కొత్త కాదని ఆయన చెప్పుకొచ్చారు. భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి వారసురాలిగా ఆమె భవిష్యత్తులో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్నారు అని మనోజ్ సంచలన ప్రకటన చేశారు. దీంతో రాయల సీమ రాజకీయాలతో పాటు కర్నూల్ ఆళ్ళ రాజకీయాల్లో కొత్త చర్చ వేడిగా వాడిగా రాజుకుంటోందివిషయానికి వస్తే భూమా కుటుంబానికి కర్నూలు జిల్లాలో ఎంతటి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయో అందరికీ తెలిసిందే. రాజకీయంగా ఆ కుటుంబం జిల్లాలో కీలక పాత్ర పోషించింది. భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి దంపతులు రాజకీయాల్లో తమదైన శైలిలో ప్రాధాన్యతతో కూడిన పాత్ర పోషించారు. వారు దివంగతులు కావడంతో ఆ కుటుంబంలో బిడ్డలు ఇపుడు రాజకీయంగా తమ అవకాశాల కోసం ఎవరి ప్రయత్నాలలో వారు ఉన్నారు. ఇప్పటికే భూమా నాగిరెడ్డి దంపతుల రాజకీయ వారసురాలిగా రంగ ప్రవేశం చేసిన అఖిల ప్రియ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు..గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి కూడా అయ్యారు. ప్రస్తుతం ఆమె ఆళ్ళగడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యేగా టీడీపీ తరపున ఉంటూ గట్టి పట్టు సాధించారుఇదిలా ఉంటే భూమా నాగిరెడ్డి దంపతుల రెండవ కుమార్తె మౌనిక రెడ్డి ఇప్పుడు రాజకీయాల వైపు చాలా ఆసక్తిగా చూస్తున్నారు అని అంటున్నారు. మంచు మనోజ్ ఈ విషయాని ధృవీకరించడంతో పాటు మౌనికా రెడ్డిది రాజకీయ కుటుంబమే అని స్పష్టం చేయడంతో భూమా మౌనిక రెడ్డి రాజకీయానికి తెర లేచినట్లు అయింది. భూమా కుటుంబంలో ఇద్దరు ఆడబిడ్డలు ఒక సోదరుడు రాజకీయ వారసత్వం విషయంలో పోటీ పడే పరిస్థితి వచ్చిందా అన్న చర్చ కూడా ఉంది. అయితే అఖిలప్రియకు గతంలో మౌనికా రెడ్డి రాజకీయంగా అండగా నిలిచి ఆమె విజయం వెనక ఉన్నారు. ఇక వారి సోదరుడు జగద్విఖ్యాత రెడ్డి కూడా అఖిలప్రియ వెంట ఉన్నారు. మౌనికా రెడ్డి రాజకీయాల్లోకి వస్తే ఆమె దారి ఏ వైపు అన్నది పెద్ద ప్రశ్నగా ఉంది. ఇక భూమా మౌనిక రెడ్డి రాజకీయంగా తన సొంత దారిలో వెళ్తారా అన్నది కూడా చర్చకు వస్తోంది. ఆమెకు మంచు మనోజ్ పూర్తి మద్దతుగా నిలుస్తారని చెబుతున్నారు. ఇప్పటికే సేవా కార్యక్రమాలు చేస్తూ ఈ దంపతులు ప్రజల మన్నన పొందుతున్నారు. రాజకీయాలు పట్ల ఆసక్తి కూడా ఉన్నట్లుగా ప్రకటనల ద్వారా తెలియజేస్తున్నారు. మంచు మనోజ్ తన పుట్టినరోజు సందర్భంగా తన సతీమణి రాజకీయ రంగ ప్రవేశం మీద తాజాగా కీలక వ్యాఖ్యలే చేశారు. దాంతో ఆమె ఎక్కడి నుంచి పోటీ చేస్తారు, ఏది పార్టీ నుంచి చేస్తారు, ఎంపీగానా లేక ఎమ్మెల్యేగానా ఇవన్నీ చర్చకు దారి తీస్తున్నాయిఇక భూమా కుటుంబానికి తెలుగుదేశం పార్టీతోనూ వైసిపితోనూ ప్రజా రాజ్యంతోనూ సంబంధాలు ఉన్నాయి. భూమా దంపతులు ఈ మూడు పార్టీల నుంచి ప్రజా ప్రతినిదులు అయ్యారు. దాంతో తెలుగుదేశంలో అక్క అఖిలప్రియ రాజకీయంగా స్థిరపడినందున మౌనికా రెడ్డి వేరే ప్రత్యామ్నాయలు చూసుకుంటారా అన్న చర్చ కూడా సాగుతోంది. ప్రజారాజ్యంలో భూమా దంపతులు పనిచేసిన కారణంగా జనసేనలో ఏమైనా అవకాశం సంపాదించి అక్కడ నుంచి పోటీ చేస్తారా అన్నది కూడా మరొక చర్చగా ఉంది. ఏది ఏమైనా భూమా మౌనిక రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం మాత్రం కర్నూలు జిల్లా రాజకీయాల్లో కొత్తగా సంచలన కలిగించే అవకాశం ఉంది. అక్క చెల్లెలు ఇద్దరూ సర్దుబాటు రాజకీయంగా ముందుకు సాగుతారా లేక ఎదురు బొదురు నిలిచి పోటీ చేస్తారా, అది కూడా వేరు వేరు పార్టీ నుంచి రాజకీయంగా ముందుకు వస్తారా అన్నది సైతం చూడాల్సి ఉంది. భూమా కుటుంబ వారసత్వం ఎవరిది అన్న ప్రశ్నకు జవాబుగా అఖిల ప్రియా ఉన్నారు. మరి పోటీగా మౌనిక రెడ్డి వస్తే మాత్రం రాజకీయం ఆళ్లగడ్డ నుంచి కర్నూలు జిల్లా వరకు రసకందాయంలో పడే అవకాశం ఉందని చెప్పక తప్పదు.


# ట్రంప్ చైనా పర్యటన విఫలమా! సఫలమా!!



ప్రపంచంలో ఇద్దరు శక్తివంతులైన నేతలు చైనా రాజధాని బీజింగ్‌లో భేటీ అయ్యారు. సహజంగానే ఈ కలయిక ఫలితాలు, పర్యవసానాల గురించి చర్చ జరుగుతోంది. అమెరికా అధినేత డోనాల్డ్ ట్రంప్ రెండవసారి చైనా సందర్శించాడు. పర్యటనకు ముందు, తరువాత కూడా ఈ ఉదంతం గురించి పెద్ద ఎత్తున విశ్లేషణలు వెలువడ్డాయి. డ్రాగన్ దేశ సందర్శన విఫలమైందని, వాణిజ్య పోరు ఎదురుతన్నిందని, అమెరికన్ కార్పొరేట్లు నిరాశాపూర్వక ప్రయత్నాలు చేసినట్లు, ఇంకా అనేక అంశాల గురించి పుంఖాను పుంఖాలుగా వ్యాఖ్యలు, వివరణలు వెలువడ్డాయి. విజయవంతమైందనే మాట ఎక్కడా వినిపించలేదు. చైనాను ఒత్తిడి చేయటంలో విఫలం కావటాన్ని వాణిజ్య యుద్ధంలో ట్రంప్ ఓటమిగా కొందరు వర్ణించారు. ఆ పెద్ద మనిషి అంతగా కోరి మరీ ఎందుకు చైనా వెళ్లాడంటే...అమెరికా ఆర్థికంగా తీవ్ర సమస్యలను ఎదుర్కొంటోందనే సమాధానం వచ్చింది. చైనా పర్యటన సమయంలో ట్రంప్ రేటింగ్ 34 శాతానికి దిగజారింది. రుణ భారం జిడిపికి వంద శాతం దాటింది. పులి మీద పుట్రలా ఇరాన్‌పై దాడి చేసి మరింత లోతుగా కూరుకుపోయింది. గౌరవప్రదంగా ఇరాన్‌తో రాజీ కుదర్చాలనే ఎజెండా తెర వెనుక ఉందని చెబుతున్నారు. వ్రతం చెడ్డా ఫలం దక్కలేదు. చైనా పైచేయిగా ఉందని వాషింగ్టన్ మేథో సంస్థ విదేశీ వ్యవహారాల మండలి (సి.ఎఫ్.ఆర్) వ్యాఖ్యానించిందంటే పరిస్థితి ఏమిటో వేరే చెప్పనవసరం లేదు. అమెరికాలో ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వాటి వెనుక టెస్లా కంపెనీ యజమాని ప్రపంచ ధనికుడు ఎలన్ మస్క్, అందరికీ సుపరిచితమైన యాపిల్, బ్లాక్ రాక్, ఎన్‌విడియా, బోయింగ్, జి.ఇ,మైక్రాన్ ఇలా అనేక కంపెనీల అధిపతులు ఉంటారు. ఎవరు మంత్రులు కావాలో, ఏ విధానాలను అనుసరించాలో కూడానిర్దేశించేది వారే. ఈ బృందం ఆశాభంగం చెందటానికి కారణాలు ఏమిటి? గతంలో చైనాకు అవసరమైన చిప్స్‌ను సరఫరా చేయటంలో ఎన్‌విడియా కంపెనీ వాటా 95 శాతం ఉండగా ఇప్పుడు సున్నా శాతానికి పడిపోయింది. చైనాకు అవసరమైన ఆధునిక చిప్స్‌ను సరఫరా చేయకూడదన్న ఆదేశాలకు సదరు కంపెనీ తలొగ్గింది. సవాలుగా తీసుకున్న చైనా తన స్వంత కంపెనీలను ప్రోత్సహించి చిప్స్‌ను అభివృద్ధి చేసుకుంటున్నది. విధి లేక నిషేధం ఎత్తివేసిన తరువాత చూద్దాం, అవసరమైనపుడు మేమే సంప్రదిస్తాం అన్నట్లుగా చైనా అటువైపే చూడలేదు. అందుకే ఆ కంపెనీ యజమాని ట్రంప్‌తో పాటు బీజింగ్ వెళ్లాడు. నూట నలభై కోట్ల జనాభాలో 2027 నాటికి 120 కోట్ల మంది మధ్య తరగతిలో ఉంటారని అంచనా. ప్రపంచంలో వీరి వాటా 25 శాతం. ఇంత మంది వినియోగదారుల మార్కెట్‌ను అమెరికా కార్పొరేట్లు వదులు కుంటాయా? వాటికి కావాల్సింది లాభాలు, వాటి కోసం రాజకీయాలు చేస్తాయి, అవి తమకు ఆటంకంగా మారినపుడు ప్లేటు ఫిరాయిస్తాయి. సంస్కరణలంటే మన మాదిరి విదేశాలకు ఏకపక్షంగా తలుపులు బార్లా తెరవటం కాదు. మనం ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ నిర్దేశిత విధానాల చట్రంలో చేస్తే దానికి భిన్నంగా టెక్నాలజీ అందిస్తే మార్కెట్‌లో అవకాశమిస్తాం అనే షరతు మీద చైనా కమ్యూనిస్టులు వ్యవహరించారు. ట్రంప్ తొలిసారి అధికారానికి వచ్చినపుడు 2018లో వాణిజ్యయుద్ధాన్ని ప్రారంభించాడు. పెద్ద మొత్తంలో అమెరికా పెట్టుబడులు తగ్గించాడు, వాణిజ్యమూ తగ్గింది. అయినా గడచిన ఎనిమిది సంవత్సరాల్లో చైనాకు స్వల్ప సమస్యలు తప్ప అదేమీ కుప్పకూలి పోలేదు. వాణిజ్యం తరువాత చిప్ వార్‌ను ప్రారంభించాడు. దాన్ని కూడా సవాలుగా తీసుకొని మీ చిప్స్ మాకు అవసరం లేదనట్లుగా ఇప్పుడు చైనా ఉంది. దాంతో చైనా పట్ల వైఖరిని మార్చుకోవాలని కొన్ని పెద్ద కార్పొరేట్ కంపెనీలు ఒత్తిడి తెచ్చిన కారణంగానే పిలవక పోయినా పెద్ద సంఖ్యలో వాటి యజమానులను వెంటేసుకొని ట్రంప్ బీజింగ్ వెళ్లాడు. చైనా కనీసం ఐదు వందల విమానాలను కొనుగోలు చేస్తుందని కొందరు జోశ్యం చెప్పారు. చివరికి దీని గురించి అడిగితే చైనాసమాధానాన్ని దాటవేయటంతో బోయింగ్ కంపెనీ వాటాల ధరలు నాలుగు శాతం పడిపోయాయి. ఎన్‌విడియా చిప్స్ కంపెనీకి సైతం ఇదే ఆశాభంగం ఎదురైందని వార్తలు. బీజింగ్ తన ప్రయోజనాలను ఫణంగా పెట్టుకొని తమకు రాయితీలు ఇస్తుందని ట్రంప్ ఎలా ఆశించాడు, ఆలోచించాడన్నది ఒక చిక్కు ప్రశ్నగా మారింది.

# చిన్న నేతలపై ఎలివేషన్ ఇస్తున్న జగన్!

కర్నూలు,: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం తహతహలాడుతోంది. 2029 ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది. అందుకోసం ఏ చిన్న అవకాశాన్ని కూడా జారవిడుచుకోవడం లేదు. ముఖ్యంగా పార్టీలో చేరికలను ప్రోత్సహించి.. బలోపేతం చేయాలన్నది జగన్మోహన్ రెడ్డి ప్రణాళిక. అందులో భాగంగా రేపల్లె నియోజకవర్గంలో మోపిదేవి శ్రీనివాసరావు అనే నేతను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. పేరులో మోపిదేవి ఉండడంతో.. ఒకప్పటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణకు సమీప బంధువు అని అంతా భావించారు. అయితే ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గత ఎన్నికల్లో పోటీ చేశారని.. ఆయనకు అక్షరాల 2800 ఓట్లు వచ్చాయని.. నోటాకు కంటే కాస్త ఎక్కువ ఓట్లు అని ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రచారం నడుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేరికల విషయంలో ఇప్పుడు భిన్న ప్రచారం నడుస్తోంది. ఆ పార్టీలో చేరేందుకు హేమా హేమీలు ముందుకు వచ్చేవారు. అటువంటిది ఓ రెండు వేల ఓట్లు వచ్చిన నాయకుడిని చేర్చుకోవడంలో జగన్మోహన్ రెడ్డి చూపించిన శ్రద్ధ ఇప్పుడు హైలెట్ అవుతోంది. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ నుంచి సాకే శైలజానాథ్ చేరిన తర్వాత.. పెద్ద పెద్ద తలకాయలు వస్తాయని అంతా భావించారు. కానీ ఇప్పుడు చిన్న నాయకులను సైతం చేర్చుకునేందుకు జగన్మోహన్ రెడ్డి అంత ఆసక్తి చూపిస్తుండడం మాత్రం విశేషం. జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసినప్పుడు రాజశేఖర్ రెడ్డి సన్నిహితులకు కనీస స్థానం లేదు ఆ పార్టీలో. ఇప్పుడు వారిని రమ్మంటూ పార్టీ నుంచి ఆహ్వానాలు అందుతున్నాయి. కానీ చిన్న నాయకులను సైతం పార్టీలో చేర్చుకునే క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అతి ఇప్పుడు చర్చకు దారితీస్తోంది.కాంగ్రెస్ పార్టీని విభేదించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు జగన్ మోహన్ రెడ్డి. ఎంతోమంది నేతలకు అవకాశాలు కల్పించారు. 151 మందికి ఎమ్మెల్యేలుగా ఛాన్స్ ఇచ్చారు. ఓ 40 మంది వరకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఓ 40 మంది వరకు ఎంపీలుగా అవకాశం ఇచ్చారు. ఓ 50 మంది వరకు మంత్రులుగా ఛాన్స్ కల్పించారు. వందలాది మందికి రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులు ఇచ్చారు. అటువంటి జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఓ చిన్న నేతను పార్టీలో చేర్చుకునే క్రమంలో ఇస్తున్న ప్రాధాన్యం అంతా ఇంత కాదు. ఒకప్పుడు ఎమ్మెల్యేలతో పాటు మంత్రులు కలిసేందుకు కూడా అపాయింట్మెంట్ లభించేది కాదు. అటువంటిది ఇప్పుడు ఒక చిన్న నాయకుడు కూడా పెద్ద నేతగా పరిగణిస్తుండడం మాత్రం గొప్ప విషయం.. కర్నూలులో సైతం: కర్నూలు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి యాక్టివ్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఇటీవల కర్నూలు నగరంలో పర్యటించారు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి. మంత్రిగా ఉన్న టీజీ భరత్ పైనే ఆరోపణలు చేశారు. అనేక రకాల విమర్శలు చేశారు. అదే స్థాయిలో టిడిపి నుంచి ఆయనపై కౌంటర్ అటాక్ ప్రారంభం అయింది. ఏదైనా వివాదం సృష్టించాలి అనుకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి రంగంలోకి దిగుతారు అనేది టిడిపి నేతలు వాదన. జగన్మోహన్ రెడ్డి వాడుకుంటున్న మనిషిగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పై ఒక విమర్శ ఉంది. దానినే గుర్తు చేస్తున్నారు టిడిపి నేతలు. ఆయన కంటే వెనుక రాజకీయాల్లోకి వచ్చిన ఆయన సోదరి, అంటే పెదనాన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమార్తె శబరి ప్రస్తుతం ఎంపీగా ఉన్నారు. కానీ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాత్రం చట్టసభలకు ఇంతవరకు ఎన్నిక కాలేకపోయారు.కర్నూలు జిల్లాలో బైరెడ్డి కుటుంబానికి ప్రత్యేక రాజకీయ ప్రస్థానం ఉంది. ఆ ఫ్యామిలీ ఆది నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ వచ్చింది. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తండ్రి కూడా ఎమ్మెల్యేగా వ్యవహరించారు. మంత్రి పదవి చేపట్టారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సైతం టిడిపి ద్వారా ఎన్నో పదవులు పొందారు. చట్టసభలకు ఎన్నికయ్యారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తమ్ముడు కుమారుడే సిద్ధార్థ రెడ్డి. ఆయనపై పలుమార్లు కేసులు నమోదయ్యాయి. ఫ్యాక్షన్ తరహాలో




కామెంట్స్ చేస్తుంటారు. తనకు జైలు జీవితం కొత్త కాదు అన్నట్టు మాట్లాడుతుంటారు. తెలుగుదేశం పార్టీలో కొనసాగిన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ సమయంలోనే సిద్ధార్థ రెడ్డి సైతం వైసీపీలో చేరారు. అయితే రాజశేఖర్ రెడ్డి తిరిగి బిజెపిలోకి వచ్చి అక్కడి నుంచి.. టిడిపిలో చేరిపోయారు. ప్రస్తుతం ఆయన కుమార్తె ఎంపీగా ఉన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటారు. పిట్ట కథలతో ప్రత్యర్థులపై విరుచుకుపడు తుంటారు. అయితే చట్టసభలకు ఇంతవరకు ఛాన్స్ ఇవ్వలేదు జగన్మోహన్ రెడ్డి. పక్క జిల్లాల్లో సైతం చాలామంది నేతలకు అవకాశం కల్పించింది జగన్మోహన్ రెడ్డి. అటువంటిది ఉద్దేశపూర్వకంగానే బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని జగన్మోహన్ రెడ్డి పట్టించుకోవడం లేదన్న విమర్శ ఉంది. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సొంత నియోజకవర్గం నందికొట్కూరు ఎస్సీలకు రిజర్వ్ చేయబడింది. మరి అటువంటిప్పుడు సిద్ధార్థ రెడ్డికి ఎంపీ సీటు ఇవ్వచ్చు కదా. లేకుంటే వేరే అసెంబ్లీ నియోజకవర్గం కేటాయించవచ్చు కదా? అనే ప్రశ్న వినిపిస్తూ ఉంటుంది. 2014లో ఛాన్స్ దక్కలేదు.

# అట్టహాసంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మెన్,పాలకవర్గం ప్రమాణ స్వీకారం...

**- ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి....ఆలయ కమిటీకి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ సూచన...ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి... పులి శ్రీనివాస్ వెల్లడి...**

**ఎడపల్లి,ఆగస్టు 24:(ప్రజా గళం)**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రా మంలోని కొండపై వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన టువంటి శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయం తెలంగాణ లోని యాదగిరి గుట్ట తర్వాత జాన్కంపేట్ శ్రీలక్ష్మీనర సింహ స్వామి ఆలయమని,ఈ ఆలయం ప్రక్యాతిగాం చిందని కాంగ్రెస్ పార్టీ ఎడపల్లి మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ అన్నారు.శ్రీ లక్ష్మీనరసింహ స్వామీ దేవస్థానం నూతన కమిటీ ఛైర్మెన్ గా చిలుక రవితో పాటు పాలక వర్గ సభ్యులు శుక్రవారం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు.వీరి చేత ఎండోమెంట్ ఇన్స్ స్పెక్టర్ సుజాత రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు నూతన కమిటీ పాలకవర్గం సభ్యులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు కొండమ చార్యులు,కృష్ణ మాచార్యులు వారి చేత అభిషేకం,పూజకార్యక్రమాలు చేయించి తీర్థ ప్రసా దాలు అందజేశారు.అనంతరం ఛైర్మెన్,కమిటీ డైరెక్టర్ లను ఆలయ కార్యనిర్వహణ అధికారి గింజుపల్లి వేణు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్,కాంగ్రెస్ నాయకు లు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భం గా పులి శ్రీనివాస్ మాట్లాడుతూ..ఎంతో ప్రసిద్ధి గాంచిన ఆలయానికి ధర్మకర్తలుగా ఎన్నుకోబడ్డారంటే మీరు ఎంతో పుణ్యం చేసుకొని ఉ ంటారని అన్నారు.అలాగే ఈ రోజు ఆలయ కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయడం స్వామివారికి సేవ చేసుకునే భాగ్యం మీకు కలిగిందని అన్నారు.ప్రభుత్వ ప్రధాన సలహాదారు, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆశీస్సులతో ఆలయ కమిటీ నియామకం,ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది అని తెలిపారు. ఆలయ కమిటీ ధర్మకర్తలుగా నియామ కం అయ్యాకా,గుడిలో ఉ న్నా,బయట ఉన్నా గుడి అభివృద్ధిపైనే ఎక్కువ దృష్టి పెట్టాలని అన్నారు.అలాగే ఆలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యర్థం ఆలోచించాలని అన్నారు.పదవికాలంలో ఉన్నన్ని రోజులు నీతిగా,న్యా యంగా ,ధర్మంగా,పనిచేయాలని సూచించారు.ఇటీవల దాతలు ఆలయం ప్రాంగాణంలోని పవిత్ర అష్టముఖి కోనేరు అభివృద్ధి కోసం ముందుకు రావడం జరిగింది అని,వారు కోనేరు కూడా చూసి వెళ్లడం జరిగింది అని తెలిపారు.అర్కిటెక్ట్ లు కూడా రావడం జరిగింది వారు కూడా త్వరలో పనులు చెప్పాడుటారని అన్నారు.ప్రతి కార్యక్రమానికి కమిటీ సహకారం ఉండాలని,దీనికి తోడుగా మా సహకారం కూడా తొడవుతుందని,దింతో ఆలయ అభివృద్ధికి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని చెప్పారు.దేవస్థానం కింద ప్రాంగణంలో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ భవనం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరుగుతుం ది అని,అనంతరం ఫంక్షన్ హాల్ నిర్వహణ బాధ్యతలు ఆలయ కమిటీకి అప్పగించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కమిటీ ముందు ముందు ఆలయ అభివృ ద్ధి చేస్తారని



ఆశిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్,ఉపసర్పం చ్ నీలం కృష్ణ,ఆలయ ఛైర్మెన్ చిలుక రవి,కమిటీ డైరె క్టర్ లు గయక్వాడ్ మోహన్,బల్ల పసుల నర్సారెడ్డి, ఉ డుత గంగాధర్,జింక లక్ష్మిలింగం,సావ్లే సంజయ్, మెట్టు రాజు,శ్రీరంగం కొండమాచార్యులు,ఎండో మెంట్ ఇన్స్ స్పెక్టర్ సుజాత రెడ్డి,ఈవో.గి ంజపల్లి వేణు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు ఈరంటీ లింగం,ఆత్మ చైర్మన్ కృష్ణ రావు, నాయకులు శంకర్ నాయుడు,టి.విజయ్ కుమార్ గౌడ్, మిద్దె చిన్నయ్య, తాహేర్,జింక లింగం,చిక్కెల లక్ష్మణ్, జక్కం బాల్ లింగం, గంగ్ర ప సాద్,క్రాంతి,ఆర్.లక్ష్మణ్ బాబు,శ్రీనివాస్,ఎంబ మోహన్, సృజన్,రహీమ్,సర్పం చ్ ల ఫోరం అధ్యక్షుడు నాగుల రాజుగౌడ్,సర్పంచ్ లు గెంటేఅలేఖ్య శ్రీనివాస్,సుండు కిషన్,దొడ్డి శ్రీనివాస్,చేపూర్ వీణ శ్రీనివాస్ గౌడ్,గోపరి స్రవంతి సుమన్,బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు,ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ, సిబ్బంది,గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంబం(వై) చెరువులో ప్రమాదవశత్తు పడి వ్యక్తి మృతి



**ఎడపల్లి,ఆగస్టు 14:(ప్రజా గళం)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం అంబం(వై) గ్రామ శివారు లోని చేరువులో ప్రమాదవశాత్తు పడి నీటిలో మునిగి నాగం చిన్న పోశెట్టి(46)మృతి చెందాడు.ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ తెలిపిన వివరాలు ప్రకారం ..అంబం (వై)గ్రా మానికి చెందిన నాగంచిన్న పోశెట్టి ఈ నెల 12 వ తేదీన సాయంత్రం నిజామాబాద్ లోని తన సోదరి ఇంటికి వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుండి వెళ్లాడు.వెళ్ళిన వ్యక్తి తిరిగి ఇంటికి రాలేదు. శు క్రవారం ఉదయం గ్రామ శివారులోని గంగ మ్మ ఆలయం సమీపంలో గల పోతాయి చెరువులో మృత దేహం తెలియాడటం స్థానికులు గుర్తించి కుటుం బ సభ్యులకు సమాచారం ఇచ్చారు.చెరువు వద్దకు వెళ్లి భార్య,కుటుంబ సభ్యులు చూడగా పోశెట్టి శవమే నని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని వెలికి తీయించి పంచనామా నిర్వహించారు.పోస్టు మార్టం నిమిత్తం బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోశెట్టి కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్ళి ప్రమాదవాశాత్తు చెరువులో పడి మృతి చెంది ఉండవచ్చని,అతని మృతిపై ఎటువంటి అనుమానం లేదని భార్య నాగం సాయమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్ఐ రమ తెలిపారు.

# గిరిజనుల సాంప్రదాయ పండుగ తీజ్

**-అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న జిల్లా బంజారా ప్రజలు**

**-నగరంలోని పాత కలెక్టరేట్ మైదానంలో పూజా కార్యక్రమాలు**

**నిజామాబాద్ సిటీ , ఆగస్టు14 (ప్రజాగళం )** బంజారా తీజ్ ఉత్సవం, దీనిని తీజారి అని కూడా పిలుస్తారని ఇది భారతదేశంలోని సంచార తెగకు చెందిన బంజారా సమాజానికి సంబంధించిన ముఖ్యమైన వేడుక అని ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి , డాక్టర్ సులోచన రాణి, డాక్టర్ బిలోజీ నాయక్ లు వెల్లడించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, బంజారాలకు గొప్ప సాంస్కృతిక వారసత్వం ఉందని . తీజ్ పండగ వారి సంప్రదాయాలలో ముఖ్యమైన భాగం అని పేర్కొన్నారు . హిందూ పురాణాలలో మూలాలున్న ఈ పండుగ పురాతన కాలం నాటిదని. వైవాహిక ఆనందం భక్తికి ప్రతీకగా శివ పార్వతిల కలయికను తీజ్ గుర్తుచేస్తుందన్నారు.తీజ్ పండగ శ్రావణ మాసం (జూలై-ఆగస్టు) లో జరుపుకుంటామన్నారు.పెళ్లి కానీ ఆడపడుచులు,బంజారా మహిళలు తమ భర్తల, కుటుంబాల ఆశీర్వాదం కోసం పార్వతీ దేవి కటాక్షం కొరకు ఉపవాసం, ప్రార్థనలు, పూజలు చేస్తారన్నారు.ఈ పూజ కార్యక్రమంలో పువ్వులు, ఆకులు, రంగురంగుల రంగోలీలతో గృహాలు, దేవాలయాలను అలంకరిస్తారన్నారు.జానపద పాటలు పాడుతూ సాంప్రదాయ నృత్యాలు చేస్తారని,పార్వతీ దేవికి ప్రార్థనలు, పండ్లు స్వీట్లు సమర్పించి ఒకరికి ఒకరు బహుమతులు, సాంప్రదాయ వస్త్రాలను




మార్పిడి చేసుకుంటారన్నారు.తీజ్ వైవాహిక సామరస్యం, ప్రేమ, భక్తి యొక్క ప్రాముఖ్యతను బలపరుస్తుందన్నారు.ఇది బంజారా సంస్కృతి, సంప్రదాయాలు సమబంధాన్ని ప్రదర్శిస్తుందన్నారు.. ఈ పండగ బంజారా ప్రజల మధ్య సంతోషం, వేడుకలను ప్రోత్సహిస్తుందన్నారు . నిజామాబాద్ నగరం ఈ నెల 14వ తేదీ నుండి 23 వ తేదీ వరకు గిరిజన బంజారా మహిళలు యువతులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా 9 రోజుల పాటు అంగరంగ వైభావంగా నిర్వహించుకుంటున్నారు. ఇందులో భాగంగా పెళ్లికాని ఆడపడులు తొమ్మిది రోజులపాటు ఎంతో భక్తిశ్రద్ధలతో గోధుమ విత్తనాలతో బుట్టలకు ఎంతో పవిత్రంగా నీరు పోస్తారన్నారు. భక్తిశ్రద్ధలతో బంజారా గిరిజన యువతులు తమ భవిష్యత్తు బాగుండాలని,సౌభాగ్యం నిండు నూరేళ్లు ఉండాలని ఈ సాంప్రదాయ పండు నిర్వహిస్తారన్నారు . ఇది గిరిజనుల ఆనవాయితీ అని చెప్పారు.తొమ్మిది రోజులు పెళ్లి కానీ ఆడపడుచులు పూజలు నిర్వహించిన అనంతరం సమీపంలో చెరువులో కానీ నదిలో కానీ వీటిని నిమజ్జనం చేస్తారన్నారు . బంజారా ఫెస్టివల్ అనేది ఒక శక్తివంతమైన అర్థవంతమైన వేడుక అని , ఇది బంజారాల గొప్ప వారసత్వం, సాంస్కృతిక గుర్తింపును ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో బంజారా సంఘ ప్రతినిధులు,మహిళలు పాల్గొన్నారు.

# బాన్సువాడలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**బాన్సువడ,ప్రజా గళం.**ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బాన్సువాడ పట్టణంలో శుక్రవారం ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి పట్టణ బీజేపీ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల గుండా కొనసాగింది.బీజేపీ నాయకులు, కార్యకర్తలు చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' నినాదాలతో దేశభక్తిని చాటుకున్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడంతో పాటు దేశ సమైక్యత, సమగ్రతను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారా యణ మాట్లాడుతూ భారతదేశ చరిత్ర, సంస్కృతి, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పడంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం కీలకమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ ఐక్యత, సమగ్రత ను చాటాలని పిలుపునిచ్చారు. 'నా దేశం.. నా జెండా.. నా గౌరవం' అనే నినాదం ప్రతి భారతీయుడి హృద యంలో నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి



శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చీదురు సాయిలు, జిల్లా కార్యదర్శి శంకర్‌గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, బీజేపీ కౌన్సిలర్ గజ్జల మహేష్, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు ప్రసాద్ కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నసురుల్లాబాద్ మండల అధ్యక్షుడు హనుమాన్లు, ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ పంతులు, బీజేపీ నాయకులు లక్ష్మీనారాయణ, చీకట్ల రాజు, శ్యామల శ్రీకాంత్, పాశం భాస్కర్‌రెడ్డి, శివశంకర్, కొండని గంగారం, సాయిబాబా, యోగి, పురుషోత్తం, సచిన్, ప్రదీప్, మహేందర్, పద్మ, నరేష్, సాయిరెడ్డి, భూమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బోర్గాశీ బ్రిడ్జి వద్ద నాకాబంది

**- వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేసిన సీపీ సాయి చైతన్య**

**నిజామాబాద్ క్రైమ్ ఆగస్టు 14 ( ప్రజా గళం )** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో నాకాబంది కార్యక్రమం ను శు క్రవారం నిర్వహించారు.నిజామాబాద్ నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోర్గాశీ బ్రిడ్జి వద్ద నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆధ్వర్యంలో నాకాబంది చేపట్టారు. నేరాల నియంత్రణ , అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించారు.పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్వయంగా నాకాబంది కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. బోర్గాశీ బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగిస్తున్న కార్లు , ద్విచక్ర వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సులు , వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్సీ) , ఇన్సూరెన్స్ , నంబర్ ప్లేట్లు తదితర వాహన సంబంధిత పత్రాలను పరిశీలించారు. వాహనాల నంబర్ ప్లేట్లు నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదా, వాహనాలకు సంబంధించిన పత్రాలు సక్రమంగా ఉన్నాయా అనే అంశాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన వాహనాలను ప్రత్యేకంగా తనిఖీ చేసి, వాహనదారుల వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను సక్రమంగా కలిగి ఉండాలని సూచించారు. నంబర్ ప్లేట్లను నిబంధనలకు



అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను ఉ ల్లంఘించి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, నేరాల నియంత్రణ, అక్రమ రవాణా నివారణ, అనుమానాస్పద వ్యక్తులు,వాహనాల కదలికలపై నిఘా పెంచేందుకు కమిషనరేట్ పరిధిలో ఆకస్మిక నాకాబందిలు, వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.వాహనదారులు పోలీసులకు సహకరించాలని, రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని కమిషనర్ సూచించారు. ఈ తనిఖీలలో నాలుగవ టౌన్ ఎస్ హెచ్ ఓ సతీష్ కుమార్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , సిసిఎస్ సీఐ అజయ్ ఎస్సైలు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ లను పట్టుకున్న పోలీసులు....

**- ట్రాక్టర్ లు,టాటా ఏస్ వాహనాలు సీజ్...అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు.... రూరల్ ఎస్ఐ రాజశేఖర్ వెల్లడి...అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు...ఎస్ఐ హెచ్చరిక....**

**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 14:(ప్రజా గళం)**బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తగ్గెల్లీ గ్రామం లో మంజీరా వాగు నుండి అక్రమంగా ఇసుకను రవా ణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను శుక్రవారం పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి,సంబంధిత వ్యక్తు లపై కేసులు నమోదు చేశారు.అదేవిధంగా మందర్న గ్రామంలో మంజీరా నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 1 ట్రాక్టర్ తోపాటు 2 టాటా ఏస్ వాహనా లను పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి, అక్రమ ఇసుక రవాణాకు సంబంధించి వ్యక్తులపై కేసు లు నమోదు చేసినట్లు బోధన్ రూరల్ ఎస్ఐ రాజ శేఖర్ తెలిపారు.ప్రభుత్వ అనుమతులు



లేకుండా మంజీరా నది,వాగుల నుండి ఇసుకను అక్రమంగా తరలించడం చట్టరీత్యా నేరమని,ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసు కుంటామని ఎస్ఐ రాజశేఖర్ హెచ్చరించారు.బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, అక్రమ రవాణాను అరికట్టేందు కు ప్రత్యేక చర్యలు చేపడుతు న్నట్లు అయన తెలిపారు.

# ఆగస్టు 15న అట్టహాసంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**- క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా పాలనాధికారి**

**నిజామాబాద్, ఆగస్టు 14 ( ప్రజాగళం ప్రతినిధి )** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. నిజామాబాద్ నగరంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఈ నెల 15న (శనివారం) మధ్యాహ్నం రెండు గంటలకు లబ్దిదారులకు ముఖ్య అతిథిగా విచ్చేయనున్న ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ భవేష్ మిశ్రా శు క్రవారం జిల్లా అధికారులతో కలిసి భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ ను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు పరిశీలించారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, రేషన్ కార్డులు కలిగి ఉన్న లబ్దిదారులు, రేషన్ డీలర్లు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పేద కుటుంబాల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న ఈ



కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ వసతి ఉండాలని, వేదిక, సీటింగ్ అరేంజ్ మెంట్, సౌండ్ సిస్టం, ఎల్.ఈ.డీ స్క్రీన్లు తదితర ఏర్పాట్లను పక్కాగా సరిచూసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, జిల్లా రెవెన్యూ అధికారి బి.గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీఆర్డీఓ సాయన్న, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ జూనియర్ అసిస్టెంట్ సస్పెండ్

**నిజామాబాద్ వైద్య విభాగం ఆగస్టు 14( ప్రజాగళం)** జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న శ్రీకాంత్ ను సస్పెండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సమయంలో కార్యాలయంలో పలు అక్రమలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడి కావడంతో ఉన్నతాధికారులు చర్యలకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ( డీఎంఈ) జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ ను సస్పెండ్ చేస్తూ ఉ త్తర్వులు జారీ చేశారు. అయితే శ్రీకాంత్ ను సస్పెండ్ చేసిన విషయం జిల్లా అధికారులు గోప్యంగా ఉంచినట్లు తెలుస్తుంది. ఏడాదిన్నర క్రితం ఖమ్మం జిల్లాలో నియామకాల విషయంలో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు





రావడంతో రాష్ట్రస్థాయి అధికారులు విచారణ జరిపినట్లు తెలిసింది. ఈ విచారణలో అక్రమాలకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో నివేదికను ఉన్నతాధికారులకు పంపించగా సస్పెండ్ చేశారు. జూనియర్ అసిస్టెంట్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంతో జిల్లా అధికారులు ఈ విషయాన్ని వెల్లడించేందుకు వెనుకడుగు వేస్తున్నారు. రెండు రోజుల క్రితమే సస్పెన్షన్ ఉత్తర్వులు వెలువడినప్పటికీ ఈ విషయాన్ని గోప్యంగా ఉంచడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. అయితే శ్రీకాంత్ ఏడాదిన్నర క్రితం ఖమ్మం జిల్లా నుండి బదిలీపై నిజామాబాద్ కు వచ్చారు. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.

# బోధన్ పట్టణంలో పోలీసులు విస్తృత వాహన తనిఖీ లు.....

**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 14:(ప్రజా గళం)**స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బోధన్ పట్టణం లో శుక్రవారం రాత్రి పోలీసులు విస్తృత వాహన తనిఖీ లు నిర్వహించారు.


ఏసీపీ శ్రీనివాస్ పర్యవేక్షణలో అనుమానాస్పద వ్యక్తులు,వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు.తనిఖీ లకు ప్రజలు సహకరించాలని పోలీసులు కోరారు.ఈ తనిఖీలో సీఐ వెంకటనారాయణ,ఎస్ఐలు, కానిస్టేబు ళ్లు ఉన్నారు.



# వరుస చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్

**- గంటల వ్యవధిలోనే దొంగను పట్టుకున్న నందిపేట్ పోలీసులు..**

**- వివరాలు వెల్లడించిన నందిపేట్ ఎస్సై వినయ్**



**నందిపేట్ ఆగస్టు 14 ( ప్రజా గళం)** ఒంటరి మహిళలే లక్ష్యంగా వరుస చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగను గంటల వ్యవధిలోనే నందిపేట్ పోలీసుల అరెస్టు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నందిపేట ఎస్సై వినయ్ వివరాలను వెల్లడించారు.నందిపేట్, మాక్లూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుస చైన్ స్నాచింగ్ కేసుల ను ఛేదించడంజరిగిందన్నారు. అంతర్ జిల్లా దొంగ నుండి 4 తులాల 3 గ్రాముల బంగారు పుస్తేల తాడులు, బైక్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.నందిపేట్, మాక్లూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గురువారం జరిగిన వరుస చైన్ స్నాచింగ్ (బంగారు గొలుసుల దొంగతనం) కేసులను గంటల వ్యవధిలోనే ఛేదించినట్లు ఎస్సై తెలిపారు.సీసీ కెమెరాల నిఘా, పక్కా సమాచారంతో నిందితుడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి దొంగిలించిన బంగారు ఆభరణాలు, నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై స్పష్టం చేశారు. నందిపేట్ మండలం బాద్గుణ గ్రామానికి చెందిన నాలేశ్వరం దిలీప్ అనే నిందితుడు గతంలో 2025 డిసెంబర్ మాసంలో తన సంబంధీకులతో కలసి 'రమేష్' అనే వ్యక్తిని హత్య చేసిన కేసులో జైలుకు వెళ్లి వచ్చాడన్నాడు.ఆ కేసును కోర్టులో కొట్టివేయించడానికి డబ్బులు అవసరం కావడం తో, ఎలాగైనా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో ఒంటరిగా వెళ్లే మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్స్ చేయాలని ప్లాన్ వేశాడని ఎస్సై వినయ్ వెల్లడించారు. పోలీసులకు, సీసీ కెమెరాలకు దొరకకుండా ఉండేందుకు బైక్ నంబర్‌ప్లేట్ 25ానిణ 9490 (జు 100) పై రెండు వేర్వేరు టీ–షర్టులు (వైట్, బ్లూ) మార్చుకుంటూ నేరాలకు పాల్పడినట్లు తెలిపారు. నందిపేట్ పరిధిలో (బజార్ కొత్తూర్ శివారు) మాయాపూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఒంటరిగా ఉన్న ఒక వృద్ధురాలికి లిఫ్ట్ ఇస్తానని బైక్‌పై ఎక్కించుకుని, మార్గమధ్యలో బజార్ కొత్తూర్ శివారు తోటల వద్ద ఆమె మెడలోని బంగారు గొలుసును తెంపుకొని పారిపోయినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మాక్లూర్ పరిధిలో (గొట్టుముక్కల శివారు): అక్కడ నుండి వేరే టీ–షర్ట్ ధరించి, గొట్టుముక్కల గ్రామం వద్ద బైక్ వెనుక వెళ్తున్న మరో మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కొని వేగంగా పారిపోయాడు.దొంగిలించిన బంగారు ఆభరణాలను విక్రయించడానికి నిందితుడు శుక్రవారం నిజామాబాద్ వైపు వెళు_ుండగా, సిర్మాజ్ పల్లి సబ్ స్టేషన్ వద్ద నందిపేట్ పోలీసులు నిర్వహిస్తున్న వాహన తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందన్నారు.. పోలీసులను చూసి




తప్పించుకునే ప్రయత్నం చేయగా పోలీసులు వెంబడించి చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందన్నారు. నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు తాను చేసిన దొంగతనాల నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుండి ఒక పుస్తె ఉన్న బంగారు గొలుసు: తూకం సుమారు 2 తులములు (నందిపేట్ వద్ద లాగినది).రెండు పుస్తెలు ఉన్న బంగారు గొలుసు: తూకం సుమారు 2.3 గ్రాములు (గొట్టుముక్కల వద్ద లాగినది). ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుందామన్నారు.ప్రజలు, ముఖ్యంగా ప్రయాణాలు చేసే సమయంలో అపరిచిత వ్యక్తులను నమ్మి లిఫ్ట్ తీసుకోవద్దు. బంగారం లేదా విలువైన వస్తువులతో ఒంటరిగా ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వినయ్ సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 112 కి గానీ, స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ సమాచారం అందించాలన్నారు.సమర్థవంతంగా పనిచేసి నిందితుడిని త్వరితగతిన పట్టుకున్న పోలీసు అధికారులను, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించడం జరిగిందన్నారు. నిందితుడిని న్యాయస్థానం లో హాజరు పరచగా రిమాండ్‌కు తరలించడమైనదని తెలిపారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పోచారం



**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 14: (ప్రజా గళం)**బోధన్ డివిజన్ బాన్సువాడ నియోజకవర్గంలోని చందూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను శుక్రవారం ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు,ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.చందూరు మండలంలోని మేడిపల్లి తండా,లక్ష్మీ సాగర్ తండా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన తన చేతుల మీదుగా ప్రారంభించారు.మేడిపల్లి గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.అనంతరం మేడిపల్లి నుంచి లక్ష్మీ సాగర్ వరకు ఎస్ డిఎఫ్ నిధులు రూ.కోటి వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు.అలాగే లక్ష్మీ సాగర్ నుంచి వ్యవసాయ పంట పొలాలకు వెళ్లేందుకు ఎస్ డిఎఫ్ నిధులు రూ.70 లక్షల వ్యయంతో నిర్మించిన మెటల్ రోడ్డు,లో లెవెల్ వంతెన ను కూడా ప్రారంభించారు.గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని,ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఈ సందర్భంగాఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# జీజీహెచ్ లో అస్తవ్యస్థ పరిస్థితులపై ఇంచార్జ్ కలెక్టర్ అసహనం

**- ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీలు**

**- తక్షణమే పారిశుధ్య సమస్యను చక్కదిద్దాలని ఆదేశం**

**నిజామాబాద్, ఆగస్టు 14 ( ప్రజా గళం ప్రతినిధి)** నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి (జీ.జీ.హెచ్)ను కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి చుట్టూ తిరుగుతూ పరిసరాలు, ఆవరణను ప్రతి అంగుళం పరిశీలించారు. అడుగడుగున నెలకొని ఉన్న అస్తవ్యస్థ పరిస్థితులను చూసి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎనిమిది అంతస్తుల భవన సముదాయంతో కూడిన ఈ ఆసుపత్రిలో నిర్వహణ లోపాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయని అన్నారు. అనేక చోట్ల డ్రైనేజీ పైప్ లైన్ల లీకేజీలు ఉండడం, ఆసుపత్రి ప్రాంగణంలో వ్యర్థ జలాలు నిలిచి ఉండడం, పరిసరాలు దుర్గంధం వెదజల్లుతూ ఉండడాన్ని గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారుల పనితీరును ఆక్షేపించారు. ప్రత్యేకించి సానిటేషన్ విభాగం లోపాలను ఎత్తి చూపారు. పరిస్థితి ఇలా ఉంటే చికిత్స కోసం వచ్చే వారు, ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వారు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంటుందని అన్నారు. ఆస్పత్రి లోపలి భాగంతో పాటు, బయట ప్రాంగణంలోనూ ఏ ఒక్క చోట కూడా నీరు నిల్వ ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలోని ఆవరణలో ఉన్న ఓపెన్ డ్రైనేజీల మీద పైకప్పు నిర్మించాలని, మురుగు జలాలు నిలిచిపోకుండా వాటిని శుభ్రం చేయించాలన్నారు. పారిశుద్ధ్య వ్యవస్థను



చక్కదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర పరిశీలన జరపాలని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ కు సూచించారు. ఎక్కడ కూడా చెత్తాచెదారం పేరుకుపోకుండా రోజువారీగా వెంటదివెంట తొలగిస్తూ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని జీ.జీ.హెచ్ అధికారులను ఆదేశించారు. ఎక్కడబడితే అక్కడ వృధా నిర్మాణ సామాగ్రి పేరుకుపోయి ఉండడంతో తక్షణమే తొలగింపజేయాలని సూచించారు. ఆసుపత్రి ప్రాంగణం రహదారి అంతా గుంతలమయంగా మారినందున, తక్షణమే మరమ్మతులు చేయించాలని అన్నారు. కుక్కలు, పశువులు ఆసుపత్రి ఆవరణలోకి రాకుండా కట్టడి చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య పనుల విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా అనునిత్యం పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, ఇతర అధికారులు ఉన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

**- పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో భారీగా ఏర్పాట్లు**

**- ఏర్పాట్లను పర్యవేక్షించిన ఇన్‌చార్జ్ కలెక్టర్, పోలీస్ కమిషనర్.**

**నిజామాబాద్‌లో ఆగస్టు 15 ( ప్రజా గళం ప్రతినిధి)**80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే వేడుకలకు భారీగా ఏర్పాట్లు చేపట్టారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను నిజామాబాద్ ఇన్‌చార్జ్ కలెక్టర్ భవేష్ మిశ్రా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య శుక్రవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో వేదిక ,బారికేడింగ్ , అతిథుల కూర్చునే ఏర్పాట్లు , పార్కింగ్ , ట్రాఫిక్ నియంత్రణ,భద్రతా చర్యలు తదితర ఏర్పాట్లను పరిశీలించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు , అధికారులు , ప్రముఖులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఆగస్టు 15న నిర్వహించనున్న



కార్యక్రమం విజయవంతంగా , ప్రశాంత వాతావరణం లో జరిగేలా పటిష్టమైన బందోబస్తు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ఏర్పాట్లను పర్యవేక్షించిన వారిలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) భుజంగ రావు , ఎ.ఆర్ ఏసీపీ శ్రీరాములు , మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ , నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , సి.ఐలు , ఆర్.ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ పాంచజన్య సంకల్ప సభ పోస్టర్ ఆవిష్కరణ

**-పార్టీ ఆవిర్భావం తర్వాత జిల్లాకు తొలిసారిగా కవిత**

**-సభ ఏర్పాట్లపై సన్నాహక సమావేశం**

**నిజామాబాద్ సిటీ ఆగష్టు 14( ప్రజాగళం)**ఈనెల 31న నిజామాబాద్ లో పాంచజన్య సంకల్ప సభ పోస్టర్లను శుక్రవారం తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు ఆవిష్కరించారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా జిల్లాకు టీఆర్ఎస్ పార్టీ చీఫ్, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత ఈ సభకు రానున్నారని వెల్లడించారు.జిల్లా కేంద్రంలోని కలెక్టర్ గ్రౌండ్ లో జరిగే ఈ సభలో తెలంగాణ రక్షణ సేన పార్టీ తీసుకున్న 5 లక్ష్యాలను కవిత వివరిస్తారన్నారు . పార్టీ సిద్ధాంతాలను పల్లె పల్లెకు చేరువ చేయాలని కవిత ఈ సభ ద్వారా పిలుపునివ్వనున్నారని పేర్కొన్నారు.పాంచజన్య సభ ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం నిజామాబాద్ లోని టిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. బహిరంగ సభను భారీ ఎత్తున విజయవంతం చేయాలని శ్రేణులకు రాష్ట్ర నాయకులు సూచించారు. పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా జిల్లాకు రానున్న కవితకు పెద్ద ఎత్తున సభ విజయవంతం చేసి ఘన స్వాగతం పలకాలని పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి అలీం తెలిపారు. నిజామాబాద్ కలెక్టర్ గ్రౌండ్ లో జరిగే సభతో ప్రధాన పార్టీలకు వెన్నులో వణుకు పుట్టాలని కోరుట్ల నియోజకవర్గ టీఆర్ఎస్ ఇన్చార్జి డాక్టర్ రఘు పేర్కొన్నారు. నిజామాబాద్ లో జరిగే పాశీచజన్య సభకు డాక్టర్ రఘు ను ఇన్చార్జిగా ఇప్పటికే ప్రకటించారన్నారు.ప్రతి పల్లె నుండి భారీ




ఎత్తున శ్రేణులు కదలాలని టీఆర్ఎస్ నాయకులు రంగునవీన్ ఆచారి పిలుపునిచ్చారు. కవితక్క రాష్ట్రంలో అందరికి ఆడబిడ్డ అయితే నిజామాబాద్ జిల్లాకు కోడలు అని ఈ జిల్లా బిడ్డను ఆదరించి అక్కున చేర్చుకోవాలని జిల్లా ప్రజలను ఆయన కోరారు. శ్రేణులు ఆ దిశగా నడుంబిగించి అన్ని వర్గాల ప్రజలను కదిలించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈనెల 26న మిలాద్ ఉన్ నబి పండుగ ఉన్నందున సభను ఈనెల 31కు మార్చినట్లు తెలిపారు.ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి నవీన్ రెడ్డి మాట్లాడుతూ వివిధ సమస్యల మీద ఇప్పటికే పార్టీ నుండి ఉద్యమాలు నిర్వహించినందున ఆ వర్గాలను కూడా సమీకరణ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సన్నాహక సమావేశంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి, పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జి ఎం.ఎ అలీమ్, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి డా. రఘు, మహిళా నాయకురాలు విజయ లక్ష్మి,టీఆర్ఎస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాను కుదిపేస్తున్న.. 'శాండ్‌విచ్ జనరేషన్' సంక్షోభం



**- వృద్ధ తల్లిదండ్రులు, పిల్లల ఆలనాపాలనతో తీవ్ర ఒత్తిడిలో అమెరికన్లు**

**- 'శాండ్‌విచ్ జనరేషన్'గా పిలుస్తున్న వీరి సమస్యపై సెనేట్‌లో విచారణ**

**- లక్షలాది మంది ఉద్యోగాలు వదులుకుని ఆర్థికంగా నష్టపోతున్నారని ఆందోళన**

**- కేర్‌గివర్స్‌కు ప్రభుత్వం అండగా నిలవాలని పెరుగుతున్న డిమాండ్లు**

వాషింగ్టన్: అమెరికాలో లక్షలాది మంది తీవ్రమైన ఆర్థిక, మానసిక, వృత్తిపరమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఒకే సమయంలో వృద్ధ తల్లిదండ్రుల బాగోగులు చూసుకుంటూ, మరోవైపు పిల్లల ఆలనాపాలనలో మునిగిపోవడంతో వారి జీవితాలు సంక్లిష్టంగా మారుతున్నాయి. 'శాండ్‌విచ్ జనరేషన్'గా పిలుస్తున్న ఈ వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై ఇటీవల అమెరికా సెనేట్ కమిటీ ఆన్ ఏజింగ్ ప్రత్యేక విచారణ చేపట్టింది. వీరికి ఫెడరల్ ప్రభుత్వం నుంచి మరింత మద్దతు అవసరమని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. సెనేట్ కమిటీ చైర్మన్ రిక్ స్కాట్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా సుమారు 11 మిలియన్ల మంది అమెరికన్లు వృద్ధ తల్లిదండ్రులు, పిల్లల బాధ్యతలతో సతమతమవుతున్నారని తెలిపారు. వీరిలో ప్రతి ఐదుగురిలో ఒకరు తమ ఉద్యోగ వేళలు తగ్గించుకోవడం లేదా పూర్తిగా మానేయడం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికాలో వేతనం లేని ఈ సంరక్షణ విలువ ఏటా 600 బిలియన్ డాలర్లకు పైగా ఉంటుందని ఆయన అంచనా వేశారు. ఈ విచారణలో సెనేటర్ ఆండీ కిమ్ తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. తన తండ్రికి అల్జీమర్స్ వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత తాను కూడా 'శాండ్‌విచ్ జనరేషన్'లో చేరానని, ప్రస్తుతం ఆయన బాగోగులు చూసుకోవడానికి ఒక కేర్‌గివర్‌ను నియమించాల్సి వస్తోందని వివరించారు. ఫ్లోరిడాకు చెందిన మేగన్ మహేర్ అనే మహిళ మాట్లాడుతూ.. తన మొదటి బిడ్డ పుట్టిన కొన్ని వారాలకే తల్లికి క్యాన్సర్ అని తేలడంతో ఒకేసారి మాతృత్వం, కేర్‌గివర్ బాధ్యతలు మోయాల్సి వచ్చిందని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ బాధ్యతల కారణంగా తాను సంప్రదాయ ఉద్యోగాలు చేయలేక స్వయం ఉపాధిపై ఆధారపడాల్సి వచ్చిందని తెలిపారు.

# పొదుపు చేస్తే.. అమెరికాను దాటేయచ్చు

ముంబై, : మన ఇంట్లో బియ్యం, పప్పులు మాత్రమే ఉన్నాయి. అవి వండుకోవడానికి నూనె, ఇతర పదార్థాలు కావాలి. అవి కావాలంటే కొనుగోలు చేయాలి. ఒక స్థాయి వరకు కొనుగోలు చేయవచ్చు. వాడకం స్థాయి దాటిపోతే బియ్యం, పప్పులలో కొంతమేర అమ్ముకొని వాటిని కొనుగోలు చేయాలి. ఇలా అమ్ముకుంటూ పోతే తినడానికి బియ్యం, పప్పులు మిగలవు. ఇప్పుడు అర్థమైంది కదా.. నరేంద్ర మోడీ భాగ్యనగరంలో పర్యటనకు వచ్చినప్పుడు ఎందుకు బంగారం కొనుగోలు చేయవద్దని చెప్పారో..ప్రధాని మాటలను నెగిటివ్ కోణంలో చూడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మన దేశానికి సంబంధించి దిగుమతులు ప్రతి ఏడాది పెరిగిపోతున్నాయి. దీనివల్ల విదేశీ మారక ద్రవ్యాన్ని భారీగా ఖర్చు పెట్టాల్సి వస్తోంది. భారత ఆర్థిక శాఖ నివేదిక ప్రకారం మన దేశం ప్రతి ఏడాది 900 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకుంటున్నది. గత ఏడాది ఇంధనం, బంగారం, వంట నూనెలు, ఎరువుల కోసం ఏకంగా 23 లక్షల కోట్లను ఖర్చు పెట్టింది. మన దేశానికి సంబంధించి దిగుమతుల బిల్లు ఏకంగా 74 లక్షల కోట్ల వరకు ఉంటుందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక మనం ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా ఉన్న దేశంగా కొనసాగుతున్నాం. మన దేశ జనాభాకు.. ఉన్న నిలువలను కాస్త అంచనా వేసుకుంటే తొమ్మిది నుంచి 11 నెలల వరకే సరిపోతాయి. ఒకవేళ అవి గనక కరిగిపోతే ఆర్థిక సంక్షోభానికి దారి తీయవచ్చు. అందువల్లే దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆ తరహాలో సూచనలు చేశారు.మన దేశ విదేశీ మారకద్రవ్య నిల్వలు 728 బిలియన్ డాలర్లు గా ఉన్నాయి. ఇది ఇరాన్ మీద అమెరికా యుద్ధం మొదలు పెట్టక ముందు. దీనిని మన కరెన్సీలో కనుక చెప్పగలిగితే 69.4 లక్షల కోట్లు. కేవలం రెండు నెలల్లోనే యుద్ధం వల్ల ఫారెక్స్ నిల్వలు 690.69 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ముఖ్యంగా దిగుమతుల బిల్లు 775 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇందులో ముడి చమురు, బంగారం, ఔషధాలు, సెమీ కండక్టర్లు, ఇతర ఉత్పత్తులు ఉన్నాయి. అయితే ఇందులో ఎరువులు, వంట నూనెలు, బంగారం బిల్లు అధికంగా ఉండడం విశేషం.

# బీజేపీతో కయ్యమేనా..!

విజయవాడ,: పదేళ్లుగా కేంద్రంలోని బీజేపీతో ఒక రకమైన అప్రకటిత మిత్రత్వం కొనసాగించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు తన రాజకీయ వ్యూహాన్ని సమూలంగా మార్చుకుంటున్నట్లు కనిపిస్తోంది. పశ్చిమ ఆసియా ఉద్రిక్తతల కారణంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు చేసిన సెవెన్ అప్పీల్స్ పిలుపుపై వైసీపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ఇది కేవలం ఒక విధానపరమైన విమర్శ మాత్రమే కాదని, బీజేపీతో తెగతెంపులు చేసుకునే దిశగా పడుతున్న తొలి అడుగు అని విశ్లేషకులు భావిస్తున్నారు. తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన వైసీపీ అధికార ప్రతినిధి పేర్ని, ప్రధాని మోదీపై నేరుగా విమర్శలు గుప్పించారు.



ప్రజలకు నీతులు చెప్పే ముందు మోదీ ఆ సూత్రాలను స్వయంగా ఆచరించి చూపాలి అంటూ ఎద్దేవా చేశారు.

Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com